# మనసు గతి ఇంతే

- శారదా అశోకవర్ధన్



ఆరోజంతా ఏదోలాగా వుంది. ఒళ్లునొప్పులుగా, బద్ధకంగా వుంది. వంటమనిషి ధనమ్మ కూడా రాలేదు. కానీ, వంటచెయ్యక తప్పదు కదా ! పోనీ ఒక్కరోజుకి హోటల్‌నుంచి క్యారియర్ తెప్పిద్దామంటే మూర్తిగారసలు ముట్టుకోరు హోటలు సాంబారూ చట్నీలు. అందుకే మెల్లగా లేచి ఫ్రిజ్ తెరిచాను. కాప్సికమ్, టమాటాలు కనిపించాయి. కటింగ్‌బోర్డూ, చాకూ తీసి తరగడం మొదలెట్టాను. కాప్సికమ్ కొయ్యడం పూర్తి చేశాను. టమాటాలు తరుగుతూ, సడన్‌గా నా ఎదురుగ్గా నుంచున్న కామాక్షిని చూసి బిత్తర పోయాను. కామాక్షి అతి మామూలుగా నవ్వుతూ బాగున్నావా? ధనమ్మ లేదా? వంట చేస్తున్నావా? అంది. 'నాకు ఒక పక్క నేను చూస్తున్నది కలా నిజమా' అన్న సంశయం.. 'నమ్మలేని నిజం రెండూ కలిసి పేల వంగా నవ్వుతూ 'ధనమ్మ రాలేదు' అన్నాను ఎలాగో చేతిలోన్ని కత్తినీ, టమాటాలనూ గిన్నెలో పడేస్తూ.' రంగడేడీ... ఎన్నిసార్లు నేను వాడికి ఉత్తరం రాసినా సమాధానం రాయడేంటీ? ఫోన్లు కూడా చేశాను. వాడెందుకో నాతో మాట్లాడడు? "ఆమె నాలుగు సంవత్సరాల తరువాత నన్ను చూడ్డానికి వచ్చి, నాకుగాని నా భర్తకి గాని, నా పిల్లలకి గాని, సంబంధం లేని ప్రశ్న అడిగింది. మండే గుండెకు ఆజ్యం పోసినట్టయినా ఓర్చుకున్నాను. రంగడంటే ఆమెకు తమ్ముడు. అరవై దాటింది వయసు. నాకన్న పెద్దవాడు. కాస్త అమాయకత్వం,కాస్త అజ్ఞానం అన్నీ మిళితమైన, ఎక్కువ చదువు సంధ్యలు లేని వ్యక్తి. అతని తెలివి

తేటలకి మించిన ఒక ఉద్యోగస్థురాలైన అమ్మాయితో వివాహం చేశారు మా మామగారు. సతీ అన సూయలా పడుంటుందనుకున్నారో, రెండు పూటలా తిండీ గుడ్డా తప్ప ఆడదానికి మరేదీ అక్కర్లేదను కున్నారో తెలీదు కానీ, ఆమె ఆధునిక మహిళ కనుక, నచ్చిన వాడితో వెళ్ళిపోయి మళ్లీ పెళ్లి చేసుకుంది. భర్తకి మగతనం లేదనీ, అతని తండ్రి, బావగారు, శ్రీరామ్మూర్తిని నా గదికి పంపారనీ మనోవృత్తిదావా వేసింది ఆమె. కానీ, సంపాదన లేని రంగడు మనోవృత్తి ఇవ్వలేడు గానీ, విడాకు లిప్పిస్తామని కోర్టు విడాకులు మంజూరు చేసింది. ఆ రకంగా రంగడు నా దగ్గరే స్థిరపడిపోయాడు. శ్రీరామ్మూర్తీ, రంగారావు, గోవిందూ ముగ్గురూ మాధవరావుగారి కొడుకులు. కూతురు కామాక్షి మాధవరావుగారి ఏకైక పుత్రిక. గోవిందూ అతని భార్య సుగుణ అమెరికాలో సెటిలైపోయి పాతికేళ్లయింది. గోవిందు మనసు వెన్నలాంటిది. కుటుంబ సభ్యులందరూ అతనికి ప్రాణసమానమే. కొందరు బంధువులు అంటే ఇష్టం. కొందరిని బంధువులు కారు వారు 'రాబందు' లంటాడు గోవిందు. ముఖ్యంగా గోవిందుకి అన్న శ్రీరామ్మూర్తి అన్నా నేనన్నా చాలా ఇష్టం. అది కామాక్షికి కంటకంగా వుండేది. గోవిందు అమెరికా నుంచి వస్తూ, నాకూ కామాక్షికి ఒకే లాంటి గిఫ్ట్స్ పట్టుకొచ్చేవాడు. కామాక్షికి తనతో సమానంగా నన్నూ చూడడం నచ్చేది కాదు.

"శ్రీమతీ! గోవిందుకి నువ్వన్నా నీ పిల్లలన్నా చాలాఇష్టం కదూ!" అనేది గోవిందు భార్య సుగుణ తినేలాగా. కానీ, సుగుణ నిజంగా సుగుణే! ఇవేవీ పట్టించుకునేది కాదు. తన తమ్ముళ్లూ, ఒదినలూ తమ ఇంట్లో ఎట్లా వుంటారో. అను రాగాలూ, అనుబంధాలూ తెలిసిన అమ్మాయి గనుక, కామాక్షి మాటలకి నవ్వి ఊరు కునేది. కామాక్షికి డబ్బు పిచ్చి ఎక్కువ. ఎంతసేపూ నగలూ, నాణ్యాలూ, ఇళ్లూ, వాకిళ్లూ, వాళ్లకెన్నున్నాయి, వీళ్ల కెన్నున్నాయి అని అంచనా వేసి దాని ప్రకారం వాళ్లని గౌరవించే స్వభావం. గోవిందుకి అక్క స్వభావం తెలుసు కనుక, అనురాగవతి అయిన ఒదినంటే ఇష్టం అనేవాట్ట సుగుణతో! సుగుణే చెప్పేది! వాళ్లు అమెరికాలో సెటిలయిపోవడం, క్రమేణా వారి పిల్లల చదువులూ వగైరాలతో వాళ్లు బిజీ అయిపోవడంతో రాక పోకలూ, టెలిఫోన్లూ కూడా తక్కువై పోయాయి. పైగా అతడు 'పి. హెచ్. డి ఇన్ ఆన్‌కాలజీ' చేసి, విజిటింగ్ ప్రొఫెసర్‌గా ప్రపంచమంతా రోజుకో ఊరుచొప్పున తిరగడం, సుగుణ పిల్లలతో యమబిజీ అయిపోవడం గోవిందు కుటుంబం క్రమేణా అందరికీ దూరమై పోయింది. ఆలోచనలలో మునిగిపోయిన నేను, "ఏమిటే! రంగడి గురించి అడిగితే చెప్పవు? ఎందుకు వాడు ఒక్క ఫోనైనా చెయ్యడు?" రెట్టించింది కామాక్షి. ఏవో ట్రాన్స్‌లోకి వెళ్లిపోయిన నేను ఉలిక్కిపడి చూశాను. క్షణం నాలో ఆవేశం కట్టలు తెంచుకుంది. "కామాక్షీ! రంగణ్ణి గురించి నన్నడుగుతావెందుకు? ఇక్కడే వున్నాడుగా అడుగు డైరెక్టుగా! పైగా రంగడు శారీరకంగా కూడా ఆరోగ్యవంతుడు కాదు. ఇప్పటికి రెండుసార్లు హార్ట్ఎటాక్ వొచ్చి అపోలోలో వుంచాము. నాకొడుకులూ, కోడళ్లూ, నా కూతుళ్లూ అల్లుళ్లూ, రంగడికి సేవలు చేశారు. ఈ బాధ్యతంతా నాకెందుకు? వాళ్లకెందుకు? నేనూ పెద్దదాన్నయి పోతున్నాను. కనీసం, నీకన్నా పెద్దదాన్నే!! రంగణ్ణి, వాళ్లనాన్న వొదిలిపెట్టిన డబ్బేదయినా వుంటే, నెలకి అతని మందుల ఖర్చులు, ఇతర ఖర్చులు అటూ ఇటూ తిరగడాని కయ్యే ఖర్చులూ, ఆసుపత్రి ఖర్చులూ పోనూ, అతనితో పాటు తీసుకెళ్లి, ఆ బాధ్యత నువ్వే వహించు. ఆఫ్టరాల్....రంగడు నీకు తమ్ముడు! నాకు దూరమే కదా?"అన్నాను. ఈ సమాధానం

**నక్సల్బరీ ఉద్యమం**

1967 మార్చి 3 న డార్జిలింగ్ జిల్లా నాయకుడైన చారమజుందార్ నాయకత్వంలో రైతుల బృందం నక్సల్బరీ ప్రాంతంలోని భూ స్వాముల భూముల్లో ఎర్రజెండాలను నాటి పంట కోసుకుని వెళ్లారు. 1967 మే 23 న ఈ రైతులను అరెస్ట్ చేయబోయిన పోలీసులకు ఆదివాసులకు మధ్య జరిగిన ఘర్షణల్లో ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్ చనిపోయాడు. ఈ భూ ఆక్రమణ పోరాటమే నక్సల్బరీ ఉద్యమంగా పేరు పొందింది.

## మైకెల్ ఏంజిలో
## (1475-1564)

1475 మార్చి 6న ప్రముఖ చిత్రకారుడు మైకెల్ ఏంజిలో ఇటలీలో జన్మించారు. శిల్ప, చిత్ర నిర్మాణ, కవిత్వ రంగాలపై చెరగని ముద్ర వేశాడు. ప్రత్యేకించి శిల్పకళలో నిష్ణాతుడు. 1547లో సెయింట్ పీటర్స్ వాస్తు శిల్పిగా నియమితుడైనాడు. స్లీపింగ్ క్యూపిడ్, బాకస్, డేవిడ్. మడోనా, మోజస్ అండ్ గ్రూప్ ఆఫ్ స్లేవ్స్, ద లాస్ట్ జడ్జిమెంట్, మొదలైన పేర్లతో గల ఆయన చిత్రాలు, శిల్పాలు ప్రపంచ ఖ్యాతి పొందాయి. 1564 ఫిబ్రవరిలో ఆయన మరణించాడు.

ఎదురుచూడని కామాక్షి వెంటనే మాటమార్చేస్తూ అమలినేని సూర్యనారాయణగారిమనవరాలి మొగుడు పోయాడు తెలుసా? అడిగింది. 'ఏం తెలివి?' అను కుంటూతెలీదన్నట్టు తలూపాను. 'బాత్‌రూమ్ కెళ్లొస్తాను' అంటూ లేచింది కామాక్షి.

★★★★★★

మనసు పొరలను చించు కుని ఆలోచనలు ఉప్పెనలా ఉబుకుకొస్తున్నయ్! ఏదో వ్యవహారాలలో అనుమానంతో అపోహతో మాటలు తుంచుకున్న కామాక్షి, ఇప్పుడు మాట కలపాలని ఒచ్చానని అంది. అదే నిజమైతే, బొంబాయి నుంచి ఒస్తున్నానని ఫోను చెయ్యడమో, ఉత్తరం రాయడమో చెయ్యకుండా ఈ పూరొచ్చాక కూడా మామయ్య గారబ్బాయి రఘునాధ్‌గారింట్లో దిగి, మర్నాడెప్పుడో, కనీసం ఒచ్చినట్టు హైదరాబాదునుంచి కూడా ఫోను చెయ్యకుండా, తిన్నగా వొచ్చి ఎదురుకుండా నిల బడడం, సర్‌ప్రైజ్ చెయ్యాలనా, షాకు తినిపియ్యాలనా లేదా సడన్ ఇన్స్‌పెక్షనా? అర్థం కాలేదు. నాలుగు సంవత్సరాలు మొహం చూసుకోకుండా, నలభై నిమిషాలు చెప్పా చెయ్యకుండా వొచ్చి, ఆకాశం, చుక్కలూ, అచ్చమ్మ బుచ్చమ్మ కబుర్లు చెబితే మనసులు కలిసిపోతాయా? దెబ్బతిన్న మనసు అతుక్కోవాలంటే ఎంత కరుణ, అప్యాయతా, అనురాగం కుమ్మరించుకోవాలి? ఎదలో కత్తుల్లా దూసుకుపోయిన సంఘటనలూ, దూషణలూ పరస్పరం మాట్లాడుకుంటే, దుర్ఘటనలను మరచి పోవాలనుకుంటే గానీ, అవి మాసిపోతాయా? అను బంధాలంటే ఆత్మకి సంబంధించినవి కావా? గుండెలో భారం గుండెలోనే వుండగా, కౌగిలించు కుంటే ప్రేమ పుష్పిస్తుందా? అక్షరాలతో ఆవిర్భ విస్తుందా? అయోమయంలో కొట్టుమిట్టాడి పోతు న్నాను. కామాక్షి వాళ్ల మామయ్యకి మా కుటుంబంతో, మా రంగడి విడాకులప్పటి నుంచే మాటలు లేకుండా పోయాయి. కారణం, రంగడి భార్య విడాకులకి రఘూ కారణ మని మా మామగారి నమ్మకం. బహుశ అది అతడి కొడుకుమీది మమకారమే కావచ్చు. కడుపు తీపితో తీసుకున్న తప్పుడు అంచ నాయే కావొచ్చు. కానీ, రఘు తన అభిప్రాయాలకి భిన్నం గా ప్రవర్తించాడని మా మామ గారు మాధవరావుగారి అభి ప్రాయం. ఎంతో తెగలేని బంధం లా వున్న రఘుతో తెగ తెంపులు చేసు కోవడమే కాకుండా, రఘుతో ఎవ్వరూ మాట్లాడడానికి వీల్లేదన్నారు ఆయన. పాపం!భార్య సుభద్రమ్మ భర్త ఆజ్ఞకి కట్టుబడి కొంత, స్వంత తమ్ముడు ఇలా చేశాడే అన్న బాధకి కొంత, మౌనంగా వుండి పోయింది. తండ్రి మీద అభి మానం, ఆఖరి వాడవడం వల్ల గారంగా పెరగడం, తండ్రి బాధ చూసి రఘూ పేరు ఎవరైనా ఉచ్చరిస్తే కూడా భరించ లేకపోయేవాడు గోవిందు! అందుకే అమెరికా వెళ్లి పోవాలని నిశ్చయించుకున్నాడు, వెళ్లిపోయాడు!

కొందరు వ్యక్తుల మనస్తత్వం విచిత్రంగా వుంటుంది. ఒకరికి దూరమవుతే మరొకరికి దగ్గరవుతారు. ప్రేమా, ద్వేషం అంతా కూడా వీళ్ల జీవితాలలో విచిత్రంగా అనిపిస్తాయి. అయితే వీళ్లు అమాయకులు మాత్రం కాదు. తమ అవసరాలు ఎవరితోనో ఒకరితో చేతులు కలిపి వాళ్ల పనులు నెరవేర్చుకునేవిగా వుంటాయి. ఏ సిద్ధాంతాలకూ వీరు కట్టుబడి వుండరు, ఒక్క వాళ్ల స్వార్థానికి తప్ప! వాళ్ల స్వార్థం కోసమే వాళ్లు బతుకుతారు! వాళ్ల కదొక్కటే లక్ష్యం! అదొక్కటే ధ్యేయం! అందుకే ముప్పై యేళ్లు మొహామొహాలు చూసుకొని కామాక్షీ రఘూ వాళ్ల కుటుంబాలు ఒక్కటయ్యాయి. రఘూ, తండ్రిని వాళ్లు దూషిస్తున్నా, తన స్వార్థం కోసం ఏమీ పట్టించు కోలేదు. కామాక్షి.

★★★★★★

ఆలోచనలలో ఉక్కిరి బిక్కిరయిన నేను కామాక్షి మాటలతో తేరుకున్నాను. "టమాటా కూర బాగుంది."

"ఆ... కాప్సికమ్ కూర కూడా..."

"............"

"ప్రేమ శత్రువు" చాలా బాగుంది డైలీ సీరియల్! నువ్వు చూస్తున్నావా? అడిగింది.

"లేదు"

"మీ అమ్మావాళ్లు, చెల్లెళ్లు తమ్ముళ్లు బాగున్నారా?" మరో ప్రశ్న.

"ఆ.."

"అన్నట్టు , 'నిన్నే పెళ్లాడుతా' సీరియల్ చూస్తున్నావా?

"అనురాధ మళ్లీ సినిమాలలో ఒస్తోంది. మొగుడు లండన్‌లో, ప్యారిస్‌లో బిజినెస్ పన్లమీద తిరుగుతుంటాడు. అనూరాధ కూతురు నాదగ్గరే వుంటుంది మహాలక్ష్మి. "ఏదేదో చెప్పుకుపోతోంది కామాక్షి!

"ఎంత పొడిపొడి మాటలు? నాకు సంబంధించని విషయాలు మాట్లాడినట్టు మాట్లాడడం, గతంలో ఏమీ జరగనట్టుగా ప్రవర్తించడం, గతాన్ని తను మర్చిపోయినట్టు, నన్ను మర్చిపొమ్మని చెప్పడం, తండ్రితోటీ తల్లితోటీ కూడా తెగతెంపులు చేసుకున్న వారందరినీ కలుసుకోవడానికి తాపత్రయ పడడం చూస్తుంటే ఆశ్చర్యం, అసహ్యం కూడా కలిగింది నాకు.

"చిన్నప్పుడు రఘు మొద్దమ్మాయి అని హేళన చేసినా, తిట్టినా. కొట్టినా, కామాక్షి మొగుడు రాజశేఖరాన్ని అప్రయోజకుడు అని గేలిచేసినా, ఊరడించిన అన్నదమ్ములూ, తల్లీతండ్రీ అందరూ ఇప్పుడు జ్ఞాపకం రావడం లేదా? తల్లీ తండ్రీ పోయారు. గోవిందు అమెరికాలో వుండిపోయాడు. రాకపోకలు లేకుండా! ఉన్న శ్రీరామ్మూర్తి అన్నయ్యా నేనూ, రంగడూ, బంధాన్ని తుంచుకోవడం, తన రక్తాన్ని తాను అవమాన పర్చుకోవడం కాదూ? నా కొడుకులూ, కోడళ్లూ నాకే కాదు వాళ్లకీ ఎంతో క్లోజ్‌గా వుండేవారు. ఇప్పుడు పావులు మార్చినట్టు వాళ్లని మార్చి, రఘూ కొడుకులతోనూ, కోడళ్లతోనూ కలిసిపోయి ఉండడం కొందరు బంధువులను కూడా ఆశ్చర్యపరచింది.

ఈ కాలంలో ఇవన్నీ పట్టించుకోవడానికీ, వేరే వాళ్ల గురించి ఆలోచించడానికీ ఎవరికి టైముంది గనుక! పిచ్చిదానా,ఈరోజుల్లో ఎవరి గొడవ వాళ్లది. అన్నీ మేడిపండు సంబంధాలే! కనిపిస్తే కౌగిలించుకుంటారు, లేకపోతే లేదు. అంతే " అని ఊరడించే వారాయన.

అయినా పెళ్లినాటి నుంచి ఈ కుటుంబంతోనే నా సన్నిహిత సంబంధాలు పెనవేసుకుపోవడం చేత, ఒక్కొక్కసారి ఆయన తమ్ముళ్లూ చెల్లెళ్ల విషయాలలో నేనే ఎక్కువ స్పందించేదాన్ని. పైగా అష్టైశ్వర్యాలతో పుట్టి, కటిక దరిద్రాన్నీ అనుభవించి, పుట్టింట్లో ఎట్లా వుండాలీ, అత్తింట్లో ఎట్లా మెలగాలీ అనే సూత్రాలను అమ్మ ద్వారా జీర్ణించుకున్న నేను, ప్రేమ పంచితే ప్రేమ ఒస్తుందనుకున్నాను గానీ, అసూయ, ద్వేషం, రోషం, పోటీ మనస్తత్వం, మానవత్వాన్నే ఉరి తీస్తుందని అనుకోలేదు.

"పిచ్చిదానివి కాకపోతే ఎందుకనుకోలేదు? మహాభారత యుద్ధం ఎందుకు జరిగిందంటావ్? ఇవన్నీ కారణాలు కావా?" చెప్పేవారాయన. రఘూకి మొదటి నుంచీ నేనంటే పడదు. 'కొందరిని చూస్తే మొత్తాలనిపిస్తుంది, కొందరిని చూస్తే పెట్టాలనిపిస్తుంది' అన్న మాట ఎప్పుడూ జ్ఞాపకం వస్తుంది నాకు. ఇవన్నీ పూర్వజన్మ సంబంధాలేవో అనిపిస్తుంది కూడా.

తల్లీ తండ్రి వున్నంతకాలం కామాక్షి, తండ్రిమాట శిరసా

**బెజవాడ గోపాలరెడ్డి**
**(1907-1997)**

నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెంలో జన్మించారు. 1927 లో శాంతి నికేతన్‌లోని విశ్వభారతి విశ్వవిద్యాలయంలో పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఉప్పుసత్యాగ్రహం మొదలైన ఉద్యమాలలో పాల్గొని ఆరు సార్లు జైలుశిక్ష అనుభవించారు. 1958లో నెహ్రూ గారి క్యాబినెట్‌లో సమాచార ప్రచార శాఖను చేపట్టారు. ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా 5 సంవత్సరాలు పనిచేశారు.

వహించింది. రాజశేఖర్ మామగారి మాటకి, ఏనాడు ఎదురు చెప్పలేదు సరికదా మరింత తందాన తానా అన్నాడు. రఘూ నీడ కూడ చూడలేదు. ఆ తరవాత గోవిందంటే కూడా కొంత భయం వుండేది కామాక్షికీ, రాజశేఖరానికీను. కొద్దో గొప్పో డాలర్లు పంపే వాడు. తండ్రి తరువాత తండ్రంత ఆర్ధరిచ్చేవాడు. రంగడు అమాయకుడవడం, శ్రీరామ్మూర్తి ఉద్యోగరీత్యా బిజీగా వుండడం వల్ల కామాక్షి ముఖ్యంగా శ్రీరామమ్మూర్తికి తనమీద ప్రేమ లేదనుకునేది! సుగుణ కాపరాని కొచ్చేదాకా ఏ బాధ్యతా లేని గోవిందు, తనకి చాలా సహాయం చేస్తున్నాడు ఆర్థికంగా కాబట్టి తనకి ఎక్కువ ప్రేమ వుందనీ, అయిదుగురు పిల్లల చదువులూ, పెళ్లిళ్లలో వున్న శ్రీరామ్ తనకి గోవిందులాగా సహాయం చెయ్యడం లేదని తెలుసుకోలేని కామాక్షి ప్రేమని డబ్బుతో బేరీజు వేసుకుంది. గోవిందు దూరమవ దంతో కామాక్షి, శ్రవంతీ శ్రీరామ్మూర్తితో గిల్లికజ్జాలు పెట్టుకుని రఘూ పంచన చేరింది. 'నీ శత్రువూ, నా శత్రువూ ఒకరే అయితే మనిద్దరం స్నేహితులం' అన్న ఆంగ్ల సామెత ప్రకారం కామాక్షి అయిన వాళ్ల చేతులు పట్టుకోవడం కన్నా కాని వాళ్ల కాళ్లు పట్టుకునేందుకు సిద్ధపడింది.

"అసూయా, ద్వేషం మానవత్వాన్ని మంట గలుపుతాయనేది అమ్మ. అలాగే డబ్బు మనిషి చేత ఎంతపనైనా చేయిస్తుంది. అఘాయిత్యాలు,హత్యలూ, ఏవైనా సరే హింసకి దారి చూపుతుంది." అనేవారు నాన్నగారు. చివరికి తల్లీ బిడ్డలు, భార్యాభర్తలూ అయినా సరే! "అమ్మా ! రంగడూ, గోవిందూ నీ బాధ్యతే" అంటూనే కన్నుమూశారు మామగారు!

మామగారొదిలిపెట్టిన పెంకుటిల్లు, నాపెళ్లి నాటినుంచీ నాదే బాధ్యత పెంకులు మార్చడం, వెల్లవేయిం చడం అంతా మాదే! అయిదు పెళ్లిళ్లూ అక్కడేచేశాం. అప్పుల్లో చిక్కు కున్న మేము ఆ పెంకుటిల్లు అమ్మేసి కొన్ని అప్పులు తీర్చేశాం. అది కామాక్షికి పట్టరాని కోపాన్ని తెప్పించింది. సడన్‌గా ఆ ఇంట్లో తనకీ భాగముందని శ్రవంతే ఈ పని చేసిందని గోవిందుని ఉసి గొలిపింది. గోవిందు పట్టించు కోలేదు! రఘూ వాళ్లమ్మ ఒక ఆడది, పెద్దగా చదువు సంధ్యలు లేని వ్యక్తి. అయినా రఘూ పిల్లల పేరుమీద తన ఇంటిని రాసి ఇచ్చింది. కానీ ఎంతో ప్రపంచ జ్ఞానం కలిగి ఎన్నో పదవులు నిర్వహించిన మాధవ రావుగారు ఏ విల్లూ రాయ కుండా పోవడం మరి మా దురదృష్టం కదూ ! కామాక్షికిదంతా అనవసరం. డబ్బే ప్రధానం. బొంబాయిలో మూడిళ్లూ, మహాబలి పురంలో ఒక కాటేజీ, ఒకే కూతురూ, తనకేమిటో ఈ దురాశ ! న్యాయం, ధర్మం రెంటికీ ఎంతో తేడా వుంది. "ఆకలికి రెండు రొట్టెముక్కలు బిడ్డలకోసం దొంగతనం చేసిన తల్లికీ, పదిలక్షలు ఎవరినో ముంచి మరో పెద్దకారు కొనుక్కోవాలని కోరుకునే బిజినెస్ మేన్ చేసిన దోషానికీ, న్యాయశాస్త్రం ఒకే శిక్ష విధించినా, ఆ రూల్‌ని ధర్మానికి బద్ధులై వాదించి గెలిపించడం. జడ్జిమెంట్ ఇవ్వడం, ఆ జడ్జీగారి ఘనత అని ఆ మధ్యన ఒక జడ్జీగారు చెప్పేరు ! ఎంత గొప్ప విషయం ! కామాక్షి చదివితే బాగుండేది అనిపించింది.

"నీ పిచ్చిగానీ, మనుషులు మారాలనే ఉద్దేశం లేనప్పుడు, ఆ ఆర్ద్రత లేనప్పుడు, మానవత్వం పూర్తిగా వారిలో మాసిపోయినప్పుడు ధనదాహం నరనరాన కరాళనృత్యం చేస్తున్నప్పుడు, ఈ నీతి వాక్యాలూ, సూక్తులూ వారికి వంటబడతాయా?" అన్నారాయన. "ఎన్ని మోసాలు చేస్తేనేమి ? ఎంత సంపాదించాడో" అంటూ గౌరవించే వారే ఎక్కువున్నారు ఈ రోజుల్లో!

"నిన్నటిదాకా వ్యభిచారిణి అయితేనేమి? నేడు మహాభక్తురాలు" అని డబ్బుంటే చాలు గౌరవించే

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

1975లో యు.ఎన్.ఒ. స్త్రీల సమస్యలపై చర్చించడానికి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఏ దేశానికి, ఏ జాతికి చెందిన స్త్రీ అయిన అణచివేతకు గురౌతున్న తీరుకు స్పందించి వారి సమస్యల పరిష్కారానికి ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరగాలని సమావేశం పేర్కొంది. 1975 లోనే మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా యు.ఎన్.ఒ ప్రకటించింది.

వ్యక్తులూ వున్నారు.అంతా డబ్బు మహిమే" అంటుంది నా స్నేహితురాలు మహిత.

" ఈకాలంలో మంచితనం చాతగానితనం!

డబ్బుంటే చాతకానితనం, గొప్పగుణం"అంటారు మా పక్కింటి రాధగారూ, శంకర్‌రావుగారూ.

కామాక్షి బాత్‌రూంలో నుంచి వచ్చేసరికి నా ఆలోచనలు ప్రపంచాన్నంతా చుట్టుముట్టి వెనక్కి చేరాయి. మనసు గజిబిజిగా అయిపోయి, తెలియని బాధతో మూలుగుతోంది. గుండె బద్ధలవుతుందేమోనన్నంత దుఃఖం, ఆవేశం, సైక్లోనులో సముద్రంలా ఎగసి పడుతోంది.

అందరం భోజనానికి కూర్చున్నాం.

న్యాయం, బుద్ధీ చెప్పే పెద్దవాళ్లందరూ కాలం చేశారు. గోవిందు న్యాయం కోసం పోట్లాడేవాడు, న్యాయం చేసేవాడు. అమెరికా నుంచి ఫ్రాన్స్ వెళుతూ గుండెపోటుతో మరణించాడు.

ఈకాలంలో మరొకరి కుటుంబవిషయాలు పట్టించుకుని, సూక్తి ముక్తావళి వినిపించే ఓపికా తీరికా ఎవరికుంది? తండ్రీ కొడుకులూ, భార్యాభర్తలు కాస్సేపు ప్రశాంతంగా మాట్లాడుకునే సమయమే కుటుంబవ్యవస్థలో మాయమైపోతోంది.

"నేనే మారాలి ! మనసు చంపుకోవాలి ! అదే నేటి న్యాయం ! ఇదే నేటి ధర్మం !" నాకు నేనే సమాధానం చెప్పుకున్నాను. వెంటనే లేచి టేబుల్‌మీద కంచాలు సర్దాను.

కామాక్షి మాత్రం, ఏ సంబంధమూ లేని, ఏవూళ్లోనో వున్న దూరపు బంధువుల గురించీ, వాళ్ల పిల్లల గురించీ, వాళ్ల ఆస్తిపాస్తుల గురించీ చెబుతోంది."

తల ఊపుతూ భోజనం పూర్తి చేశాను, "ఆహా... కాలమహిమ " అనుకుంటూ!

అయినా వెధవ మనసు ఆగదు కదా! తన పని తను చేస్తూనే వుంటుంది.

'ఇంతకీ కామాక్షి రాజశేఖరాలు ఎందుకు వచ్చినట్టు ? తెగిన బంధుత్వాన్ని కలుపుకోవాలి అనే అనుకుంటే కొన్ని నిమిషాలు సరిపోతాయా? మనసు విప్పి మాటాడుకోవద్దా? గతంలోని విషయాలు తవ్వకొని పోట్లాడుకోకపోయినా ఒకరినొకరు అర్ధం చేసుకునే విధంగా మాట్లాడుకోవద్దు. అప్పుడే కదా ఒకరిమనసు ఒకరికి అర్ధమయ్యేది? అదేదీ లేకుండా సంబంధం లేని మాటలతో కాలం గడిపితే, ఒకరికొకరు అర్ధమౌతారా? మనసులు కలుస్తాయా?

నేననుకుని ఏంలాభం? అవతలి వారి ఆలోచనలు వేరుగా ఉన్నప్పుడు ?

నా ఆలోచనలను ఆపలేని నా అశక్తతకి నేనే నవ్వుకుంటూ భోజనం వడ్డించాను.!!

"మనసుగతి ఇంతే! మనిషి బ్రతుకింతే! మనసున్న మనిషికీ సుఖము లేదంతే !!" మనసులోనే మహాకవి ఆత్రేయకి నమస్కరించాను!! ★

